# TAM Patrika

September 2015 - Volume 1, Issue 1.

# మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక



*Don't read success stories,
you will only get a message.*

*Read failure stories,
you will get some
Ideas to get success .. !!*



Best Compliments from....
SRIDHAR VANNEMREDDY
Paradise
Indian Cuisine
حلال
HALAL Food is Available
Paradise Indian Cuisine
Fine Dine . Bar . Grill & Banquet
1660 Whitehead CT, Gwynn Oak, MD 21207, Phone : 410-594-9600
Web: www.paradisemaryland.com, E-mail: paradisemaryland@gmail.com
we do
CATERING
for any event

with best compliments from...

# Grand Patron Members



Janaki Bogineni



Jagadeesh Ganapatinedi

Patron Members:

1. Srinivas Samineni
2. Srinivas Dama
3. Venkata Suresh Geda
4. Sasikanth Godavarthi
5. Venkata Reddy Yarram
6. Ramesh Ponnada
7. Srilakshmi Chaparala
8. Subbu Sista
9. Siva Naga Mahesh Nelakudity
10. Ramani & Phani Maruvada



SivaNagaMahesh Nelakudity



*Life Members and well wishers of*

**TAM**

# TAM పత్రిక

సంపుటి - 1

సంచిక - 1

సెప్టెంబర్ - 2015


## ప్రారంభ సంచిక


ప్రధాన సంపాదకులు
Editor in Chief
**నాగ ప్రసాద్ గణపనేని**
Naga Prasad Ganapaneni

నిర్వాహక సంపాదకులు
Executive Editor
**సందిరెడ్డి కొండలరావు**
Sandireddy Kondala Rao

సహాయ సంపాదకులు
Associate Editor
**చెరుకూరి రాజశేఖర్**
Cherukuri Rajasekhar



**ADDRESS :**

Telugu Association of Maryland,

2713 Sunnyside LN,

Ellicott City, MD 21043.

Phone : 571-499-8645

info@tamaryland.org

e-mail : tampatrika@gmail.com


## ....విషయ సూచిక....


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | అధ్యక్షుని సందేశం | 6 |
| 3. | వైభవంగా TAM ఆవిష్కరణ సభ | 8 |
| 4. | TAM ప్రారంభోత్సవ చిత్రాలు | 13 |
| 5. | సంతృప్తి | 16 |
| 6. | Just Breathe | 17 |
| 7. | భారత జాతి రత్నం అబ్దుల్ కలాం | 18 |
| 8. | ఎర్రగౌను | 21 |
| 9. | Ayurveda | 23 |





The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.

# సంపాదకీయం



'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' గా అభివర్ణింపబడే అందమైన భాష మన తెలుగు భాష.

ఆంగ్ల మాధ్యమాలతో, సాంకేతిక విప్లవాలతో తెరమరుగవుతున్న తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని మన తరువాత తరాల వారికి విశదీకరించాల్సిన బాధ్యత ప్రవాసాంధ్రులందరిపై ఉంది. అచ్చ తెలుగులో మాట్లాడి, తెలుగులో వ్రాసి, తెలుగులో చదివినప్పుడే ఇది సాధ్యమవుతుంది.

తెలుగుభాష ఒక జీవనది. అద్భుతమైన సంస్కృతీ వారసత్వం మన సొంతం. నన్నయ్య, తిక్కన, ఎర్రా ప్రగడ మనవారు. త్యాగయ్య, క్షేత్రయ్య, అన్నమయ్య పలికిన పదం మనది. చరిత్రలో విజయనగర సామ్రాజ్యపు దరహాసం మనది. కాకతీయ సామ్రాజ్యపు పౌరుషం మనది.

కృష్ణశాస్త్రిలా భావుకత్వాన్ని పలకరించాలని ఉంది. ఆత్రేయలా మనసు తీరాలను జయించాలని ఉంది. మన్యం వీరుడు అల్లూరిలా గర్జించాలని ఉంది. మన భాష, మన సంస్కృతి, మన చరిత్ర, మన వంటకాలు, మన నాట్యాలు, మన మహనీయుల జీవిత చరిత్రలు, మన సాంకేతికత పంచుకోవాలని ఉంది.

వీటన్నింటికీ TAM ఒక మంచి వేదిక అవుతుందని ఆశిస్తున్నాను.

శ్రీశ్రీ తన మహాప్రస్థానంలో ఇలా అన్నారు. "నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను. నేను సైతం భువన భవనపు బావుటానై నింగికెగిశాను". అలాగే మనందరం TAM మహా ప్రయాణంలో, సాంస్కృతిక కార్యక్రమాల్లో, సహాయ కార్యక్రమాల్లో భాగమవ్వాలని ఆశిస్తున్నాను.

తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా సి.నారాయణరెడ్డి గారు ఇలా ఉటంకించారు.

"తెలుగు జాతి మనది. రెండుగ వెలుగు జాతి మనది" దానర్థం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలందరు సోదరులే. తెలుగు వారందరం కుల, మత రహితంగా, విభేదాలకు తావివ్వకుండా, ఏకతాటిపై ముందుకు సాగాలని ఆశిస్తున్నాను.

మిత్రులు, TAM అధ్యక్షులు, కూకట్ల శ్రీనివాసరావు గారు పత్రికకు పద సుమాలతో కూర్చిన ఆర్టికల్ వ్రాయమన్నప్పుడు నా మనసులో కలిగిన భావాలకు అక్షర రూపమిది. ఎంతో వ్రాయాలని ఉంది. మనసు విప్పి మరల మరల పంచుకోవాలని ఉంది. అలాగే, భావాలను సరళంగా వ్యక్తీకరించగలిగే ప్రతి ఒక్కరూ TAM పత్రికలో ఆర్టికల్ వ్రాయాలని ఆశిస్తున్నాను.


నాగప్రసాద్ గణపనేని
Editor in Chief

# Telugu Association of Maryland

# మేరీలాండ్ తెలుగు సంఘం



## అధ్యక్షుని సందేశం

**Srinivas Kukatla**
President

**Vijay Gorrel**
Vice President

**Srinivas Samineni**
Convener

**Sudhakar Gotike**
Secretary

**Srinivas Dama**
Treasurer

**Kola Goud**
Jt. Secretary

**Venkat Naraharisetty**
Jt. Treasurer

**G. Rakesh Madhav**
Chair - Cultural

**Mrs. Kalyani Sunki Reddy**
Event Management Chair

**Sarada Ragummadi**
Chair - Social Media

**Mrudula Mallina**
Women Sports - Chair

**Swathi Ranga**
Chair - Decoration/Stage

**Kotla Tippareddy**
Chair - Sports

**Swathi Kuditipudi**
Education/Literacy/Telugu Promotion-Chair

**Suma Donga**
Membership Promotion - Chair

**Murali Batchu**
Publicity Chair

**Ramki Komakula**
Media Chair

**Raj Pasumarthi**
Community Services - Chair

**Vamsi Reddy Ingu**
Public Relations - Chair

**Naga Prasad Ganapaneni**
TAM Patrika - Chair

**Anitha Muthoju**
Women Forum Chair

'దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ వారి అక్షరసత్యాలు ఏ దేశానికైనా అతికినట్లు సరిపోతాయి. భౌతికమైన ప్రేమ వలన కలిగే ఆనందం శాశ్వతం కాదు. ప్రకాశం జిల్లా లోని ఓ మారుమూల గ్రామం నుండి వచ్చిన నేను మా ఊరిలో చేసిన చిన్న చిన్న మంచి పనులు పేదవారి కళ్ళల్లో ఎంతటి ఆనందాన్ని కలిగించాయో చూసినప్పుడు ఆ సత్యం నాకు అవగతమయింది.

ఒక వ్యక్తిగా నేను కొంతవరకు మాత్రమే చేయగలను కానీ ఒక సంస్థ గా చాలా చేయవచ్చు. మన చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ మన తెలుగు రాష్ట్రాలలోని మరిన్ని గ్రామాల్లో చాలా మంది జీవితాల్లో వెలుగు నింపొచ్చు అనే స్ఫురణ వచ్చిందే తడవుగా మేరీలాండ్‌లోని మిత్రుల ముందు అభిప్రాయాలు తెలిపినప్పుడు వచ్చిన స్పందన అమోఘం, అనిర్వచనీయం. 'నేను సైతం' అన్న రీతిలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సభ్యులుగా మరియు కీలక భాగస్వాములుగా నిలిచారు.

విశేషమైన ఆదరణతో అనుకున్న నెల రోజులు కూడా తిరగక ముందే TAM అవతరణ ఘనంగా మేరీల్యాండ్‌లో జరగడం అద్భుతం. ఒక రాష్ట్రస్థాయి సంస్థ ఇంత వేగంగా రూపుదిద్దుకోవడం కేవలం అందులోని సభ్యుల చైతన్యానికి నిలువెత్తు నిదర్శనం. ముఖ్యంగా మేరీల్యాండ్ లోని మహిళా సభ్యులు ఒక ఉప్పెనలా ముందుకు వచ్చి ఉత్సాహంగా TAM ఆవిర్భావం ఇంత తొందరగా జరగడానికి కారణభూతమయ్యారు.

మేరీల్యాండ్ నుండి ఎందరో ఉద్దండులు TAM గౌరవసభ్యులుగా ఉండటానికి సంతోషంగా తమ అభిమతాన్ని తెలియజేయడం TAM విజయాల్లో మొదటిది. ఈ సందర్భంగా డాక్టర్. శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారికి, డాక్టర్. శ్రీ నరిశెట్టి ఇన్నయ్య గారికి, శ్రీమతి పాకాల రాజశ్రీ గారికి, శ్రీ మీర్ అబ్దుల్లా గారికి, శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు గారికి, మరెందరో భుజం తట్టి ప్రోత్సాహం అందించిన వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

"పంచేకొద్దీ పెరిగేది ప్రేమ, చేసేకొద్దీ తిరిగి పొందేది సాయం" అని నేను నమ్ముతాను. ఈ చైతన్యం ఇలాగే అప్రతిహతంగా కొనసాగుతూ మేరీలాండ్ తెలుగు ప్రజల అవసరాలు గమనించి సహాయపడుతూ, తెలుగు వెలుగులు రాజేస్తూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ, మనకు ఎంతో చేసిన మాతృభూమిలోని గ్రామాలకు చేతనైనంత సేవ చేస్తూ TAMని ఉన్నత విలువలతో నడపటానికి నన్ను తొలి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న మేరీలాండ్ తెలుగుమిత్రులందరికీ ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. అందరి అంచనాలు అందుకునేలా కష్టపడతాను అని వాగ్దానం చేస్తున్నాను.



మీ... కూకట్ల శ్రీనివాస్
TAM President
మేరీలాండ్ తెలుగు సంఘం

# CURIE LEARNING

*learning with the leader ...*



SHARPENING MINDS | STRENGTHENING SKILLS

- Does your child struggle to keep up with schoolwork?
- Do you want assistance planning your child's academic success?
- Do you want to provide your child with a challenging learning environment?

**The Curie Learning Key to Success:**

- A disciplined approach to learning through practice and training.
- Comprehensive learning modules taught at the conceptual level.
- Training provided by highly qualified Subject Matter Experts.

## Curie Learning is the place to be!

Curie Learning is a leading provider of customized after school learning programs for students from Pre K through high school. We offer a host of Advancement and Enrichment programs.

Students trained at Curie Learning have achieved higher academic success rates compared to those without this advanced learning.



**Courses Offered:**

- Pre-K, Kindergarten and Grade 1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

**Corporate Office:**
Curie Learning LLC
43250 Stonewall Pond St.,
South Riding, VA 20152
Email: info@curielearning.com

**CURIE LEARNING - ELLICOTT CITY CENTER**
3240 Corporate Ct, Suite C
Ellicott City, MD 21042
Ph: (443) 325-5298 | 860-906-8786

www.curielearning.com

# వైభవంగా మేరీలాండ్ తెలుగు సంఘం ఆవిర్భావ సభ

ఏ దేశమేగినా... ఎందుకాలిడినా... ఏ పీఠమెక్కినా... ఎవ్వరెదురైనా... పొగడరా నీ తల్లి భూమి భారతిని... నిలుపరా నీ జాతి నిండు గౌరవము.... ఈ మాట ప్రవాసంలో వున్న ప్రతి తెలుగువారి మనసులలో నిరంతరం ప్రతిధ్వనిస్తూనే వుంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థాయిలో వున్న అనేకమంది ప్రవాస భారతీయులు, ముఖ్యంగా ప్రవాస తెలుగువారు దేశ ప్రతిష్ఠను, తెలుగువారి ప్రతిష్ఠను పెంపొందించడానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా అమెరికాలో వున్న ప్రవాస తెలుగువారు తమ దేశభక్తిని, తమ ఐక్యతను చాటడంలో ముందంజలో వున్నారు. అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రంలో వున్న తెలుగువారందరూ ఇప్పుడు ఒక సంఘంలా ఏర్పడటం ఒక శుభ పరిణామం. ఇక్కడి తెలుగువారందరూ TAM మేరీలాండ్ తెలుగు సంఘం (Telugu Association of Maryland) అనే పేరుతో ఒక్కతాటి మీదకు వచ్చారు.




ఈ నూతన సంఘం ఆవిర్భావ సభ ఆగస్టు 15, 2015వ తేదీన మేరీలాండ్ రాష్ట్రంలోని కివానిస్ వ్యాలెస్ ప్లేస్, ఎల్లికాట్ సిటీ టౌన్‌హాల్లో వైభవంగా జరిగింది.

ఐదు వందల మందికి పైగా తెలుగువారు హాజరైన ఈ సభకు మేరీలాండ్ తెలుగు సంఘం (TAM ) అధ్యక్షుడు కూకట్ల శ్రీనివాస్ ఆహ్వానం పలికారు. తమ ప్రసంగాలతో సభకు శోభను పెంచారు. తొలుత వేదపండితుల మంత్రోచ్చారణతో వైభవంగా పూజా కార్యక్రమాలు, జ్యోతి ప్రజ్వలన జరిగాయి. అనంతరం ఇటీవల మరణించిన భారత మాజీ రాష్ట్రపతి శ్రీ ఏపీజే అబ్దుల్ కలామ్ గారి మృతికి సంతాపం తెలిపారు. అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాల వేసి సభికులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలామ్ వ్యక్తిత్వాన్ని




పలువురు కొనియాడా రు. ఆ తర్వాత భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుని, స్వాతంత్ర్య సాధన కోసం పోరాడిన నాయకులను గుర్తు చేసుకుని, వారి స్మృతికి నివాళులు అర్పించారు.

దాదాపు 100 మంది సభ్యులతో తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. ఈ నూతన సంస్థ లోగోను డా॥ యడ్ల హేమప్రసాద్ సభికుల హర్షధ్వానాల మధ్య ఆవిష్కరించారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ సంస్థ లక్ష్యాలు, ఆశయాల గురించి సంస్థ అధ్యక్షుడు కూకట్ల శ్రీనివాస్ తెలియజేస్తూ వీడియో ప్రదర్శన చేశారు.

ఈ సందర్భంగా డా॥ యడ్ల హేమప్రసాద్ మాట్లాడుతూ, "మేరీలాండ్‌లో తెలుగు సంఘాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ సంఘం రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి తెలుగువారికి మరింత చేరువ కావాలి. ఈ సంఘ ఆవిర్భావ సభకు అనుకున్న దానికంటే ఐదు రెట్లు ఎక్కువమంది తెలుగువారు హాజరు కావడం సంతోషించదగ్గ అంశం. కూకట్ల శ్రీనివాస్ నాయకత్వంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.




మేరీలాండ్ తెలుగు సంఘం అధ్యక్షుడు కూకట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, "తెలుగు భాషను, సంస్కృతిని కాపాడుకుంటూ ప్రవాస తెలుగువారికి ఎలాంటి సమస్య వచ్చినా వారికి అండగా నిలిచేందుకు ఈ సంఘాన్ని స్థాపించాం. వలస (వీసా) సమస్యలుగానీ, ప్రమాదాలుగానీ,






మోసాలుగానీ తెలుగువారికి ఎదురు కాకుండా, తెలుగువారు వాటి బారిన పడకుండా ఎల్లవేళలా మా సంఘం అండగా వుంటుంది. తెలుగు సాంస్కృతిక విద్యాభివృద్ధికి మా సంస్థ నిర్విరామ కృషి చేస్తుంది. రాబోయే ఏడాది కాలంలో మా సంస్థ తరఫున మరిన్ని కార్యక్రమాలను రూపొందించనున్నాం. ఏ వ్యక్తితోగానీ, సంస్థతోగానీ శత్రుత్వం లేకుండా అందరినీ కలుపుకుపోతూ, అందరి పూర్తి సహాయ సహకారాలతో సంస్థను ముందుకు తీసుకెళ్తాం. ఈ సంస్థ ఏర్పాటుకు నాతోపాటు కృషి చేసిన అన్ని అనుబంధ సంఘాల సభ్యులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అన్నారు.

మేరీలాండ్ తెలుగు సంఘం డైరెక్టర్ యర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ, "మనం నేడు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం. అయితే ఇప్పుడు మన దేశంలో జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాలు, అవినీతి చూస్తుంటే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందా... లేదా అనే సందేహం, ఆవేదన కలుగుతున్నాయి. దేశంలో పేరుకుపోయిన రుగ్మతలను, అనమానతలను





రూపుమాపడానికి ప్రవాస తెలుగువారంతా సంఘటితం కావాలి" అన్నారు.

మేరీలాండ్ తెలుగు సంఘం మరో డైరెక్టర్ సుబ్బు శిష్టా మాట్లాడుతూ, "ఈ సభకు తెలుగువారు అధిక సంఖ్యలో హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రతివారికీ వ్యక్తిగతంగా ఎన్నో పనులు వున్నప్పటికీ అవన్నీ మానుకుని సంఘం ఆవిర్భావ సభకు కుటుంబ సమేతంగా వచ్చినందుకు ధన్యవాదాలు" అన్నారు. అలాగే CATS అధ్యక్షులు మధు కోలా మాట్లాడుతూ, ప్రవాస తెలుగువారికి సహజంగా ఎన్నో సమస్యలు ఎదురవుతూ వుంటాయని, వాటిని నివారించడానికి సంఘంలోని సభ్యులను చైతన్యవంతులను చేయాలని కోరారు. రమేష్ పొన్నాడ మాట్లాడుతూ TAM ఆవిర్భావానికి సంతోషం వ్యక్తం చేశారు. ముందు ముందు TAM మరిన్ని సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి లలిత కళలు, క్రీడలపై తెలుగువారికి మనోవికాసం కలిగించాలని కోరారు. ఇతర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు కొండలరావు, విజయ్ గొర్రెల, శ్రీలక్ష్మి చాపరాల, వెంకట్ సురేష్, కిరణ్ అమిరినేని తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు.

అలాగే మహిళావిభాగం అధ్యక్షురాలు అనితా ముత్తోజు, ఇతర సభ్యులు రమాదేవి మందడపు, శ్యామల తిరునగరి, కళ్యాణి సుంకిరెడ్డి, స్వాతి రంగా మాట్లాడుతు మహిళలు TAMలో గౌరవింపబడుచున్నారని, అందువలన మరింత భాగస్వామ్యం తీసుకున్నట్లు తెలిపారు. హరిణిరెడ్డి గారు పిల్లలకు పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా మాధవి, పద్మ, కళ్యాణి, శారదాలు వ్యవహరించారు. ఈ కార్యక్రమము మొత్తానికి కన్వీనర్‌గా సామినేని శ్రీనివాస్‌గారు





వ్యవహరించారు. ఈ కార్యక్రమము అత్యంత విజయవంతం అయినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన కార్యవర్గ సభ్యులకు సహాయం చేసిన మిత్రులందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం వందన సమర్పణ జరిగింది. కూకట్ల శ్రీనివాస్, సుబ్బు శిష్టా, నాగ ప్రసాద్ గణపనేని, ప్రసాద్ చల్లగుండ్ల, వెంకటరెడ్డి యర్రం, గోఖలే కుడితిపూడి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

సభానంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగువారి కుటుంబ సభ్యులతో అత్యంత వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సహస్ర అనే విద్యార్థిని చేసిన క్లాసికల్ డాన్స్ సభికులను అబ్బురపరిచింది. డాన్ ఆర్నాల్డ్ చే సితార్ కార్యక్రమం, రాంప్, విద్యార్థిని విద్యార్థులచే భరతనాట్యం, జానపద నృత్యం, సంగీతం, పాటలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగుదనం ఉట్టిపడేలా వుండి, సభికులను ఆకట్టుకున్నాయి.

సమావేశం అనంతరం ప్యారడైజ్ ఇండియన్ రెస్టారెంట్ అధినేత TAM సభ్యుడు వన్నెంరెడ్డి శ్రీధర్ తెప్పించిన తెలుగు వంటకాలతో అందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనాలు చేశారు. తెలుగు వంటకాలైన గోంగూర, ఆవకాయ, పులిహోర, పరమాన్నం, పప్పు, పొంగలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ తమ మాతృభూమి స్మృతులు మదిలో కదిలేలా చేశాయి. TAM కు మీడియా భాగస్వాములుగా
TV5, TV9 లు వ్యవహరించారు. సంఘం ఆవిష్కరణ కార్యక్రమాలపై ప్రత్యక్ష ప్రసారాలు మరియు ప్రత్యేక కథనాలు ప్రసారం చేశారు.




















# TAM
# ప్రారంభోత్సవ చిత్రాలు





## TAM
## ప్రారంభోత్సవ చిత్రాలు





# TAM ప్రారంభోత్సవ చిత్రాలు





















# సంతృప్తి

.... చెరుకూరి రాజశేఖర్
సహాయ సంపాదకులు

*ప్రతి అఖండ విజయానికి ప్రయత్నమే తొలిమెట్టు. అత్యున్నత సేవాభావంతో TAM ఆవిర్భావం ఒక చక్కటి ప్రయత్నం. ఇతర తెలుగు సంఘాలను ఆహ్వానించి వారి సమక్షంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించడం స్నేహపూర్వక వాతావరణానికి నిలువెత్తు నిదర్శనం.*

మనచుట్టూ ఉన్న వారికి సహకరించడం అంటే మనకి మనం సహాయం చేసుకోవడమే. ఈ ఆశయంతో టి.ఎ.యం. అన్ని వర్గాలను కలుపుకుని మున్ముందుకు వెళ్ళాలి. ఉన్నత విలువలు కలిగినవారు స్వయంగా ముందుకు వచ్చి TAM లో ప్రధాన భూమిక పోషించడం ముచ్చటైన విషయం. వీరి సారధ్యంలో జనియించిన TAM నిప్పులు చెరుగుతూ నింగికి దూసుకెళ్ళాలని, సేవే సొగసుగా శోభిల్లాలని కోరుకుందాము.

దేశంకాని దేశంలో తెలుగు వారి మధ్య సంబంధ బాంధవ్యాలు పెంపుదలలో TAM కీలక భూమిక వహించాలి. కుటుంబం అంటే భార్య, భర్త, పిల్లలు మాత్రమే కాదు. మన చుట్టూ వున్న సమాజం కూడా అనే స్పృహ ప్రజల్లో కలిగించి, వారిని చైతన్యవంతులను చేసి సంఘ మెరుగుదలకి తోడ్పడాలి.

ఈ మధ్య తరచు వివిధ కారణాలతో తెలుగు విద్యార్థులు అమెరికాలో ప్రమాదాల బారిన పడుతూ కన్న వారికి తీవ్రమైన శోకాన్ని కలిగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితి రాకుండా మేరీలాండ్ కు కొత్తగా భారతదేశం నుంచి వచ్చే విద్యార్థులకు, ఇతరులకు తగు సూచనలు చేయాలి.

కన్నప్రేమను, మాతృదేశ వాతావరణాన్ని ప్రతిబింబించడం సాధ్యం కాకపోయినా, ఇక్కడ మనకూ కావలసిన వారు ఉన్నారు అన్న గొప్ప భావన మేరీలాండ్ తెలుగు సభ్యుల్లో కలిగించాలి. దీనికి ఏకైక మార్గం మరింత మంది తెలుగు వారిని TAM కార్యకలాపాల్లో భాగస్వాములను చేయడమే. ఎవరికి ఆసక్తి ఉన్న రంగాల్లో వారిని ముందుకు దూసుకెళ్ళేలా ప్రోత్సాహం అందించడం టి.ఎ.యం. బాధ్యతల్లో ఒకటిగా ఉండాలి.

సంఘమే నేను, నేనే సంఘం అన్న
భావన కలిగిననాడు
పులకరించును మేను!
దేవుడంటే మట్టి బొమ్మ కాదు...
మానవత్వానికి ఒక గూడు
తోటి మనిషిలో కొలువైవున్న మంచితనంలో
అది చూడు!
నేను అంటే ఒంటరి, మేము అంటే సరిసరి,
మనము అంటే భళాభళి
స్నేహితులున్నవాడే శ్రీమంతుడు స్నేహమే
జీవితమన్నవాడు కావాలి టి.ఎ.యం.సభ్యుడు.

మన తాతలకు తండ్రులకు ఎంతమంది సహాయం చేస్తే మన కుటుంబాలు ఈ రోజు ఇలా హాయిగా వున్నాయో? అలాగే వారు ఎంతమంది ఇతరులకు సహాయం చేసారో? కలుపుగోలుతనం, సేవాభావం అన్నవి మానవులకు మాత్రమే ఉన్న గొప్ప సుగుణాలు. మంచి లక్షణాలు ఆచరణలో పెట్టకపోతే మనకు మనమే కాదు మానవాళికే అన్యాయం చేసినవారమవుతాము.

ఇదే నేల మీద రేపు మన వారసులు తిరుగుతారు అన్న విషయం అందరూ గుర్తుంచుకోవాలి. మనం కేవలం వారికి ధనాన్ని, విజ్ఞానాన్ని మాత్రమే వారసత్వంగా ఇస్తే సరిపోతుంది అనుకోవడం భ్రమ. స్వచ్ఛమైన స్నేహమయ వాతావరణం వున్న సమాజాన్ని వారికి ఇవ్వగలగాలి. ఇది ఏ ఒక్కరి వల్లో జరిగేది కాదు. రాత్రికి రాత్రి జరిగేది అంతకన్నా కాదు. నిత్య వ్యాయామం ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో, మంచి ఆలోచనలు, నడవడిక నిత్యం ఆచరించడం అంతే ముఖ్యం.

మనం సాధించే విజయంలో ఎంత ఆనందం ఉంటుందో, పక్క వారి విజయాలకి మనం చేయూతనివ్వగలిగితే అంతకంటే ఆనందం కలుగుతుంది. అలా చేసిన రోజున మనకు ప్రశాంతమైన నిద్ర పడుతుంది. ప్రశాంతమైన నిద్రను కూడా ఇవ్వలేని విజయాలు మనకెందుకు? ఆలోచించండి!!



# JUST BREATHE

*Tina Al*

*Yoga was first originated in India over 5,000 years ago. It comes from the Sanskrit word "yuj" which means union. Yoga and breathing is the union of body and mind. According to today's needs, many types of yoga have come up - hot yoga, vayu yoga, artistic yoga, and power yoga etc.*

*This ancient practice along with a proper diet, has high curative values for any age and for almost any issues like stress, obesity, beauty, concentration, migraine, diabetes, gynecological issues including pre-natal/post-natal and many more. Asanas have to be tailored according to the issues and age of each person. Not only for adults but yoga is also very helpful for children who also face a lot of stress, working hard for academic/professional development in today's race for success. It is a pity that mental as well as spiritual development is being badly neglected. Hence practicing yoga will help them in developing a stable mind, will power, concentration, memory, discipline and self confidence.*

*More awareness must be spread about yoga. Even in this hectic schedule one must adopt and practice yoga everyday for atleast half-an-hour. Then it is a sure way of achieving beauty of both - heart and soul!*





# భారత జాతి రత్నం అబ్దుల్ కలాం

- ఇలపావులూరి మురళీమోహనరావు

పేదరికంలో జన్మించి, వీధి పాఠశాలలో చదువుకొని, శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించి, క్షిపణి ప్రయోగాలకు ఆదిపురుషుడై, భారతదేశానికి అణ్వస్త్రాలను తయారు చేసి ఆ తరువాత దేశ రాజ్యాంగ అధినేతగా ఒక వ్యక్తి ఎదగడం ఊహించగలమా?

ఆర్.ఎస్.ఎస్ మూలాలు కలిగిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని యన్.డి.ఎ. ప్రభుత్వం ఒక మైనారిటీ వర్గానికి చెందిన ముస్లిం మతస్తుణ్ణి భారతదేశ రాష్ట్రపతిగా చేసి ఉన్నత శిఖరాగ్రాన కూర్చోపెడుతుందని కలలోనైనా ఊహించడం సాధ్యమా? అవి రెండూ సాధ్యమైనాయి.

అటువంటి విశేషాలు కేవలం మన ప్రజాస్వామ్య భారతావనిలోనే సాధ్యమవుతాయి.

మన పొరుగుదేశం పాకిస్థాన్ తన అణ్వస్త్ర పితామహుడిపై దేశద్రోహం నేరం మోపి జైల్లో పడేసింది. కానీ భారత్ మాత్రం తన అణ్వస్త్ర పితామహుణ్ణి అత్యున్నత అందలం మీద అధిష్టింప చేసింది. అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్న భారతరత్నను భారత రాష్ట్రపతిగా ప్రపంచానికి పరిచయం చేసింది.

ఆ ఘనతను సాధించిన మహాశక్తి మిసైల్ మాన్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం!

భారతదేశ 11వ రాష్ట్రపతిగా 25.07.2002 నాడు అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవి స్వీకరించిన మధుర ఘట్టాన్ని యావత్ దేశం తిలకించి, పులకరించింది.

15.10.1931న హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం రామేశ్వరంలో ఒక నిరుపేద తమిళ ముస్లిం కుటుంబంలో అబ్దుల్ కలాం జన్మించారు. ఆయన తండ్రి జైనులాబుద్దీన్ ఒక చిన్న పడవకు యజమాని. రామేశ్వరం వెళ్ళిన యాత్రికులను తన పడవలో సముద్ర విహారం చేయించే వృత్తి చేసేవాడు. అంతేకాక దగ్గరలో ఉన్న మసీదులకు ఇమామ్‌గా వ్యవహరించేవాడు. చిన్నప్పుడు చదువులో పెద్ద తెలివిమంతుడు అనిపించుకోకపోయినా కష్టపడి చదువుతాడు అని ఉపాధ్యాయులతో ప్రశంసలు పొందాడు. పదోతరగతి వరకు రామనాథపురంలో చదివిన కలాం ఉన్నత విద్యకోసం తిరుచినాపల్లి సెయింట్ జోసఫ్ కళాశాలలో భౌతికశాస్త్రంలో పట్టా పొందారు. తొలి నుండి పరిశోధనలపై విపరీతమైన ఆసక్తి కలిగిన కలాం మద్రాస్ ఐ.ఐ.టి.లో చేరి ఏరోస్పేస్ ఇంజనీర్ చేశారు. ఆ తరువాత డి.ఆర్.డి.ఒ.లో శాస్త్రవేత్తగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అప్పుడే ఆయన చిన్న తరహా హెలికాప్టర్‌ను రూపొందించారు. 1969లో అబ్దుల్‌కలాం ఇస్రోలో చేరడంతో ఆయన జీవితం సరికొత్త మలుపును సంతరించుకుంది. 1970లో అబ్దుల్‌కలాం ప్రాజెక్ట్ డెవిల్, ప్రాజెక్ట్ వెలియంట్ అనే రెండు ప్రాజెక్టులను నాటి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. అయితే నాటి ప్రధాని ఇందిరాగాంధీ మంత్రివర్గం ఆ ప్రతిపాదనలు తిరస్కరించింది. అయినా కలాం సామర్థ్యం మీద అచంచల విశ్వాసం కలిగి తన విచక్షణాధికారాలను ఉపయోగించుకొని కలాంకు నిధులు మంజూరు చేశారు.



పిదప ఇందిరాగాంధీ నిర్వహించిన అణుపరీక్షల విజయం వెనుక అబ్దుల్ కలాం హస్తం ఎంతైనా ఉంది.

1980లో రోహిణి ఉపగ్రహం ప్రయోగం విజయవంతం కావడంతో కలాం పేరు మారుమ్రోగి పోయింది. ఇక ఆ తరువాత కలాం వెనుదిరిగి చూడలేదు. క్షిపణులు, ఉపగ్రహాలు, రాకెట్లు అనేకం రూపొందించారు. రక్షణ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకోవాలన్న భారతదేశ దాహాన్ని తీర్చిన విజ్ఞాన గని కలాం. భారతదేశ రక్షణ శాఖ సలహాదారుగా 1992 నుండి పనిచేసిన కలాం, పివినరసింహారావు హయాంలోనే పోఖరాన్ పరీక్షకు పునాది వేశారు. అయితే ఆ కార్యం వాజ్‌పేయి హయాంలో జరిగి వాజ్‌పేయిని బలోపేతం చేసింది.

అప్పటికి ఆయనకు దేశంలోని ఉన్నత పురస్కారాలు మొత్తం లభించాయి. 1981లో పద్మభూషణ్, 1990లో పద్మవిభూషణ్, 1997లో భారతరత్న పురస్కారాలు అబ్దుల్‌కలాంను వరించాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు 40 డాక్టరేట్లను ప్రధానం చేసి ధన్యులయ్యాయి.

2002లో ఆయనను రాష్ట్రపతి పదవికి ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఎంపిక చేసింది. కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు పలికింది. రాష్ట్రపతిగా ఆయన ప్రస్థానం అనితర సాధ్యం. ఎటువంటి వివాదాల జోలికి పోకుండా ప్రజల రాష్ట్రపతిగా ఖ్యాతి గడించారు. 350 గదుల పై చిలుకు కలిగిన సువిశాలమైన రాష్ట్రపతి భవనాన్ని ఆయన ప్రజాదర్బారుగా మార్చివేశారు. వేలాది ప్రజలు అనునిత్యం రాష్ట్రపతి భవనాన్ని సందర్శించే లా చర్యలు తీసుకున్నారు. అంతేకాదు దేశంలోని శాస్త్రవేత్తలందరిని రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించి ఒక ప్రయోగశాలగా మార్చివేసిన ఘనత కూడా కలాందే. రాష్ట్రపతిగా ఆయన రికార్డులు అనేకం. ఆయన తొలి బ్రహ్మచారి రాష్ట్రపతి. సుఖోయ్ ఫైటర్ జెట్‌లో ప్రయాణించిన తొలి రాష్ట్రపతి. నియంత్రణరేఖ, అత్యంత ఎత్తైన ప్రాంతం సియాచిన్‌ను సందర్శించిన తొలి రాష్ట్రపతి.

భారత సైన్స్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన తొలి రాష్ట్రపతి కూడా కలామే. రెండోసారి కూడా రాష్ట్రపతి కావాలని కలాం అభిలాష వ్యక్తం చేసినా కొన్ని రాజకీయ కారణాల వలన ఆ కోరిక నెరవేరలేదు.






పరిశోధనల తరువాత కలాంకు అత్యంత మక్కువ అయిన విషయం బోధన. విద్యార్థులు, చిన్నారులు కలాంకు ఎంతో ఇష్టమైన వ్యాపకం. పదవీ విరమణ తరువాత గెస్ట్ ప్రొఫెసర్‌గా తన కలలను సాకారం చేసుకున్నారు కలాం. "పెద్ద కలలుకనండి. వాటిని సాకారం చేసుకోండి" ఇదీ ఆయన విద్యార్థులకు నూరిపోసిన తారకమంత్రం. ఆయన ఉపదేశం కోట్లాది విద్యార్థులలో స్ఫూర్తిని నింపింది. బోధించిన తరువాత విద్యార్థుల నుంచి సందేహాలను ఆహ్వానించి మళ్ళీ వాటికి ఓపికగా జవాబులు ఇచ్చేవారు. మరికొద్ది నిమిషాలలో మరణిస్తారు అనగా కూడా షిల్లాంగ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉపన్యాసం ఇస్తున్నారు.

వైద్యరంగంలో కూడా కలాం పరిశోధనలు మానవాళికి ఎంతో మేలు చేశాయి. డా॥ సోమరాజుతో కలసి హృదయ కవాటం లో అమర్చే కరోనరీ స్టంట్‌ను అతి తక్కువ ఖర్చుతో రూపొందించారు. పోలియో వ్యాధిగ్రస్తులకు అతి తక్కువ బరువుతో పరికరాన్ని తయారు చేసి లక్షలాది మంది రోగుల జీవితాలకు వెలుగును ప్రసాదించిన అపర ధన్వంతరి అబ్దుల్ కలాం.

శాస్త్రవేత్తగా, పరిశోధకునిగా, రాష్ట్రపతిగా వన్నెలీనిన అబ్దుల్ కలాం గ్రంధకర్తగా కూడా తనదైనముద్ర వేశారు. ఆయన రచించిన వింగ్స్ ఆఫ్ ఫైర్, మై జర్నీ, ఇన్స్పైరింగ్ థాట్స్ పుస్తకాలు బహుళ పాఠకాదరణ పొందాయి. ఇక పిల్లలతో, విద్యార్థులతో ఆయన మమేకమైన తీరు అలనాటి జవహర్‌లాల్ నెహ్రూని జ్ఞప్తికి తెస్తాయి.

భారతదేశ చరిత్రపై చెరగని ముద్ర వేసిన అబ్దుల్ కలాం పదవీ విరమణ చేసి ఇంటికి వెళ్ళిపోయిన రోజున ఆయన తన వెంట తీసుకెళ్ళినది ఎంతో తెలుసా? రెండు సూట్ కేసులు, రెండు పుస్తకాలు. రాష్ట్రపతిగా తనకు వివిధ దేశాధినేతలు బహూకరించిన వస్తువులు, జ్ఞాపికలు అన్నీ ప్రజలకే అంకితం ఇచ్చేసి, తను ఏవిధంగా రాష్ట్రపతి భవనానికి వచ్చారో, అదే విధంగా వెళ్ళిన అతి నిరాడంబరుడు అబ్దుల్ కలాం. మరణించే రోజున కూడా ఆయన తన కాన్వాయ్‌లోని ఒక గార్డు 5 గంటలు నడుస్తున్న జీపులో నిలబడి వుండడం చూసి, ఆ తరువాత ఆ గార్డుకు క్షమాపణ చెప్పిన అరుదైన వ్యక్తిత్వం అబ్దుల్ కలాంలో తప్ప మరెవరిలోనూ చూడలేము.

ఒక చిన్న యం.యల్.ఎ. గా పనిచేసినవాడు కొద్దికాలంలోనే వందల కోట్లరూపాయల ఆస్తులు కూడబెడుతున్న ఈ రోజుల్లో అబ్దుల్ కలాం మరణించిన రోజున ఆయన మిగిల్చిన ఆస్థి ఏమిటో తెలుసుకుంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. కేవలం మూడు జతల బట్టలు, రెండు చిన్న పెట్టెలు, బ్యాంకులో కొద్ది వందల రూపాయలు.

అబ్దుల్ కలాం 27.07.2015 న అమరపురిలో దేవతలకు పాఠాలు బోధించడానికి దేవేంద్రుని ఆహ్వానాన్ని మన్నించి స్వర్గలోకానికి వెళ్ళిపోయారు.

84 సం॥లు పూర్ణజీవితాన్ని గడిపి, తన కార్యదక్షతతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచిన అబ్దుల్ కలాం చరితార్థుడు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక.

జ్ఞాపకాలు

# ఎర్రగౌను



స్వాతి రంగా

నేను చిన్నప్పుడు ప్రతీ వేసవి సెలవులకీ మా అమ్మమ్మగారి ఊరు వెళ్తుండేదాన్ని... మరిపెడ అని వరంగల్ జిల్లాలో ఉంటుంది... అమ్మమ్మ గారి ఇల్లు చాలా పెద్దది... చక్కని ఇల్లు ఇంటి చుట్టూ పెద్ద పెరడు ఒక మంచినీళ్ళ బావి అనేక రకాల పూల మొక్కలు, పళ్ళ మొక్కలు చాలా ప్రశాంతంగా ఉండేది ఆ ప్రదేశం. మా ఇల్లు ఊరికి చివర ఉండేది. ఎంచక్కా మా పెరడులోంచి పొలాల్లోకి దారి కూడా ఉండేది ఇంటి పక్కనే ఒక శివాలయం కూడా ఉండేది... ఇంక చెప్పేదేముంది కోడి కూయకముందే సందడి మొదలు అక్కడ... వచ్చేవాళ్ళు పొయ్యేవాళ్ళు, పొలం పనులు, పశువుల్ని తోలుకెళ్ళేవాళ్ళు అబ్బో ఉదయం ఐదు దాటితే చచ్చినట్టు నిద్ర లేవాల్సిందే... నేను మా తాతయ్య ఉదయాన్నే లేచి తాటి తోపులోకి వెళ్ళే వాళ్ళం లేత ముంజల కోసం... మామిడికాయల కాలం మొదలైదంటే చక్కగా మామిడి తోటలోకే... ఇంట్లో అమ్మమ్మ, తాతయ్య, ముగ్గురు పిన్నిలు, మామయ్య ఉండేవాళ్ళు... నేను చిన్నపిల్లని కదా కనుక మనదే రాజ్యం అక్కడ... తాతయ్య ధాన్యం వ్యాపారం చేస్తుండే వాళ్ళు రైతుల వద్ద కొని మార్కెట్టులో అమ్మడం అన్నమాట... మా ఊరికి చుట్టుప్రక్కల ఎక్కువగా తండాలు ఉండేవి అక్కడ లంబాడీలు ఎక్కువగా ఉండేవాళ్ళు. నేను కూడా వెళ్తుండేదాన్ని అక్కడికి మా తాతయ్యతో పాటు...

అప్పుడు నాకు ఓ ఏడేళ్ళు ఉంటాయనుకుంటా మా తాతయ్య కొట్టులో ఉన్నారు.. అమ్మమ్మ నన్ను ఏదో ఇచ్చి రమ్మని పంపించింది. తాతయ్య దగ్గరికి వెళ్ళేటప్పుడు ఎవరినైనా తీసుకెళ్ళమని చెప్పింది కూడా... నేనేమో నేను ఏం చిన్నపిల్లని కాదు నేను ఒక్కదాన్నే వెళ్తా అని చెప్పి బయలుదేరాను. వెళ్ళేటప్పుడు బాగానే వెళ్ళాను తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు ఇంటికి కొట్టుకి ఒక 15 నిమిషాలు నడక ఉంటుంది. కాస్త దూరం వచ్చాక నా వెనకాల ఎవరో వస్తున్నట్లు అనిపించి వెనక్కి తిరిగి చూసా ఎవరో రెండు ఎద్దులని తోలుకెళుతున్నారు. కొంచెం భయం వేసింది. నడక వేగం పెంచాను నాకు ఎద్దులంటే భయం నన్ను చూసి అవి కూడా వేగం పెంచాయ్ వాటి కాపలావాడేమో వాటిని



ఆపలేకపోతున్నాడు. నేను భయం కొద్ది పరుగెత్తసాగాను. అవి నన్ను వెంబడిస్తున్నాయ్ నేను ఏడుస్తూ పరుగు పెడుతున్నాను. అప్పుడే అకస్మాత్తుగా ఒక స్వరం వినిపించింది అయ్యో అదేంటి అమ్మాయ్ ఎర్ర గౌను వేసుకొని అలా పరిగెడుతున్నావ్ వాటికి ఎరుపు అంటే పడదుకదా అన్నారు.. అంతే నాలో ఉన్న భయం రెట్టింపైంది ఒకటే పరుగు ముందు నేను వెనక అవి... ఒకటే అరుపులు మధ్యలో జానకమ్మ గారి ఇల్లు కనిపిస్తే అందులో దూరిపోయా ఆ కంగారులో గేటు వేయడం మర్చిపోయా అంతే అవి కూడా నాతో పాటు వొచ్చేసాయ్ మన పల్లెటూరులో గేటులు పెద్దవి ఉంటాయ్ కదండి... ఇక చూస్కోండి మళ్ళీ బయటకి పరుగు అలా పెరుగెత్తి పరుగెత్తి ఊరంతా రెండుచుట్లు వేశాను ఎలాగోలా తప్పించుకొని మా ఇల్లు చేరాను ఎవరో చూసి నన్ను లోపలికి తీసుకెళ్ళారు. వాళ్ళు కూడా గేటు వేయడం మర్చిపోయినట్టున్నారు. అవి లోపలికి వచ్చి చేసిన నాశనం అంతా ఇంతా కాదు. ఇంతలో ఎవరో మహానుభావులు వచ్చి వాటికి తెలుపు గుడ్డ చూపించి వాటిని శాంతపరిచారు. నేనైతే అమ్మమ్మని చుట్టేసి భయంతో వణికిపోతూ ఒకటే ఏడుపు. జ్వరం కూడా వొచ్చేసింది. ఇంతలో ఈ విషయం మా తాతయ్యకి తెలిసి పరిగెత్తుకుంటూ వొచ్చేసారు. అమ్మమ్మని ఒకటే తిట్లు నేను ఆ భయంలో కూడా "అమ్మమ్మని తిట్టోద్దు తన తప్పేం లేదు" అని అరిచాను. అంతే ఒక్కటిచ్చారు మా తాతయ్య... తరువాత దగ్గరకు తీసుకొని ముద్దుచేశారనుకోండి అప్పటి భయం నాకు ఇప్పటి వరకు పోలేదనుకోండి. ఇప్పటికీ కూడా ఎద్దుని చూస్తే ఒక కిలోమీటరు దూరంలో ఉంటాను. ఇక అప్పటి నుంచి ఎప్పుడు అమ్మమ్మ వాళ్ళ ఊరు వెళ్ళినా ఒక్కదాన్ని ఎక్కడికి వెళ్ళలేదు. ఎవరో ఒకరిని తోడు తీసుకెళ్ళేదాన్ని. ఇదండీ ఎర్ర గౌను అనుభవం.


*Best compliments from....*

ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE, CATONSVILLE, MD 21228

icore Infotech

Spice n Curry

UNiFY Solutions Inc.



# Ayurveda

- Sujatha Srinivasan

*Ayurvedic medicine -- also known as Ayurveda -- is one of the world's oldest healing systems. The primary focus of Ayurvedic medicine is to promote good health, rather than to fight diseases.*

*Since the merry season of cold and flu is fast approaching , here are some strategies to treat cold . The ingredients used here are items used in our day to day cooking.*

1. *Add a teaspoon of cumin seeds to 1 glass of boiling water. Simmer for a few minutes, strain, and let it cool. Drink it 12 times a day. If sore throat is also present, add a few small pieces of dry ginger to the boiling water.*

2. *Take two garlic cloves crushed and boiled in water along with half a teaspoon turmeric powder. This is an excellent antidote for cold.*

3. *Grind six pepper corns. Mix it with a glass of warm water, sweetened with 56 batasha (a variation of sugar candy). Take this for a few nights.*

4. *Take a concoction of ginger juice and honey, a few times a day. This remedy gives instant relief from cough and cold.*

5. *Lemon is excellent for cold. The saying goes, "A lemon a day keeps the cold away." Mix the juice of two lemons in 2½ cups of boiling water sweetened with honey. Take this at bed time. It is a very effective remedy for bad cold.*

6. *For acute cold in the head, boil 1 tablespoon pepper powder in a cup of milk along with a pinch of turmeric. Drink this once daily for 3 days.*

7. *For severe cold: Take one tablespoon lukewarm honey with 1/4 spoon cinnamon powder daily for 3 days. This process will cure most chronic cough, cold and clear the sinuses.*

*Daily use of honey and cinnamon powder strengthens the immune system and protects the body from bacteria and viral attacks. Scientists have found that honey has various vitamins and iron in large amounts. Constant use of honey strengthens the white blood corpuscles to fight bacteria and viral diseases.*

# Advisory Board


**Dr. Yadla Hema Prasad**
Advisory Board


**Smt. Rajashree Pakala**
Advisory Board


**Mr. Meer Abdulla**
Advisory Board


**Dr. Innaiah Narisetti**
Advisory Board


**Mr. Subbarayudu Jakkampudi**
Advisory Board

# Board of Directors


**Ramesh Ponnada**
Chairman, Board of Directors


**Kondal Rao Bokkisam**
Board of Director


**Venkata Reddy Yarram**
Board of Director


**Archana Kathi**
Board of Director


**Venkata Suresh Geda**
Board of Director


**Subbu Sista**
Board of Director


**Srilakshmi Chaparala**
Board of Director


**Kiran Amirineni**
Board of Director

# Executive Committee



**Srinivas Kukatla**
President



**Vijay Gorrel**
Vice President



**Srinivas Samineni**
Convener



**Sudhakar Gotike**
Secretary



**Srinivas Dama**
Treasurer



**Naga Prasad Ganapaneni**
TAM Patrika - Chair



**Kola Goud**
Jt. Secretary



**Venkat Naraharisetty**
Jt. Treasurer



**G. Rakesh Madhav**
Chair - Cultural



**Mrs. Kalyani Sunki Reddy**
Event Management Chair



**Sarada Ragummadi**
Chair - Social Media



**Mrudula Mallina**
Women Sports - Chair



**Swathi Ranga**
Chair - Decoration/Stage



**Kotla Tippareddy**
Chair - Sports



**Swathi Kuditipudi**
Education/Literacy/Telugu Promotion - Chair



**Suma Donga**
Membership Promotion - Chair



**Murali Batchu**
Publicity Chair



**Ramki Komakula**
Media Chair



**Raj Pasumarthi**
Community Services - Chair



**Vamsi Reddy Ingu**
Public Relations - Chair



**Anitha Muthoju**
Women Forum Chair

# Core Committee

Financial Audit Committee
- Chair – Madhavi Kaipa
- Co-chair – Srinivas Thirumalasetty

Awards Committee
- Chair - Kiran Velivelli
- Co-chair – Vijayachandra Reddy Alluru
- Co-chair –Shafi

Business Networking Committee
- Chair – Ashwin Puppala
- Co-chair – Vasavi Kaza

Bylaws Committee
- Chair – Rajasekhar Reddy Yaramala
- Co-chair – Rajasekhar Cherukuri
- Co-chair – Jyothirmai Yarlagadda

Cultural Committee
- Chair – G Rakesh Madhav
- Co-chair – Anu Oruganti
- Co-chair – Archana Sandireddy
- Co-chair – Rajesh Peddi

Decoration Committee
- Chair – Swathi Ranga
- Co-chair - Srujana Nadendla

KidsArt Committee
- Chair – Harini Reddi
- Co-chair – Ganga Bhavani Narla

Summer Camps
- Chair- Saritha Erupula
- Co-chair - Shravya Thotakura

Election Committee
- Chair - Thiru Chokkaku
- Co-chair - Kishore Talasila
- Co-chair - Sagar Kandi

Event Management Committee
- Chair – Kalyani Sunkureddy
- Co-chair - Sainath Bandari
- Co-chair - Lakshmi Patibandla

Facility Services
- Chair - Sasi Godavarthi
- Co-chair - Kishore Korrapati

Food Committee
- Chair - Jitendra Chivukula
- Co-chair - Bhagath Yarlagadda

Health Services Committee
- Chair – Srinivas Allada
- Co-chair – Ravinder Reddy Gajulapally

Hospitality Committee
- Chair - ShyamalaTirunagari
- Co-chair - Srinadh Kandru
- Venkat Nutalapati

Immigration Committee
- Chair – Janaki
- Co-chair: Prasad Cherekar
- Member: Kiran Tatavarthi

Memberships Committee
- Chair – Suma Donga
- Co-chair – Siva Vasireddy

Publicity and Marketing
- Chair – Murali Batchu
- Co-chair – Udaya Mugada

Public Relations
- Chair – Vamsi Reddy Ingu
- Co-chair – Padma Nuthalapati

Social Media Committee
- Chair – Sarada Ragummadi
- Co-Chair – Vinod Sekhar

Social Services Committee
- Chair - Raj Pasumarthi
- Co-chair: Vamsi Motaparthy

Spiritual Committee
- Chair: Srinivas Potu
- Co-chair: Lakshmi Posa

## Sponsorships and Ads Committee
- Chair - Jagadish Ganapathinedi
- Co-chair - Kishore Tubati

## Sports Committee
- Chair – Tippareddy Kotla
- Co-chair (Volleyball) – Ramarao Tulluri
- Co-chair (Table Tennis) – Ramakrishna Gangavarapu
- Co-chair (Cricket) – Siddardh Nannapaneni
- Co-chair (Tennis) – Kiran Kumar Chandra

## Women Sports/Games
- Chair: Mrudula Mandalapu
- Co-chair – Sushma Uppalapati

## Team Square / Emergency Help Line
- Chair - Prasad Challagundla
- Co-chair - Harish Kukatla

## Telugu/Literacy/Festivals Committee
- Chair – Swathi Kuditipudi
- Co-chair - Ramani Nemani
- Co-chair - Apparao Pathuri

## Transportation Committee
- Chair - Ram Chandar Rangini
- Co-chair – Srinivas Yalamanchi

## Visitor Services
- Chair - Vasu Putta
- Co-chair – Sandeep Godavarthi

## Technology/Web Committee
- Co-chair – Venkateswara Sharma
- Co-chair - Chakradhar Penumarthi

## Women Forum

- Chair: Anitha Muthoju
- Co-chair: Ramadevi Mandadapu

## Volunteering Services
- Chair: Chandra Chilamakurthy
- Co-chair: Smitha Bodepudi


